నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
సోమవారం 3 నవంబర్ 2025
పేజీలు 12




- ఫుట్ పాత్ ను ఆక్రమించిన వ్యాపారులు!
- మిన్న కుండి పోయిన మున్సిపల్, పోలీసుశాఖలు!

## పుంగనూరులో.. ట్రాఫిక్ కష్టాలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్ర జఠిలంగా మారింది. నిత్యం ప్రధాన వీధుల గుండా ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేయాలంటే ప్రజలు జడుసుకుంటున్నారు. పలమనేరు నుండి మదనపల్లి కి వెళ్లాలంటే పుంగనూరులోని ప్రధాన వీధి గుండా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. నగరంలోనే భారీ వాహనాలు, బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించాల్సి ఉండడంతో నిత్యం రద్దీ ఏర్పడుతుంది. గత కొంతకాలం నుంచి ప్రజలు నడిచేందుకు వినియోగించే ఫుట్ పాత్ లను వ్యాపారులు ఆక్రమించుకొని నడిచేందుకు వీలు లేకుండా చేయడంతో ప్రజలు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు నిత్యం రద్దీగా ఉండే వీధుల్లో నడిచి వెళ్లాలంటే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న పరిస్థితి నెలకొంది. పట్టణ జనాభాకు తోడు వాహనాల సంఖ్య కూడా పెరిగింది. ఈ కారణంగా పట్టణ ప్రధాన జంక్షన్ లో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. ఇక ఆదివారం వచ్చిందంటే మాంసం దుకాణాలు, కూరగాయల దుకాణాలు, సంతల రోజున మరింత ట్రాఫిక్ సమస్య తలెత్తి ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదచారులు, వాహన చోదకులు, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు వాహనదారులు రోడ్డు పక్కనే ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడం, ఆటో డ్రైవర్లు ఆటోలు రోడ్డుపై నిలిపివేయడం లాంటి సమస్యలు కూడా నిరంతరం ఉత్పన్నం అవుతున్న కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య ప్రధానంగా ప్రైవేట్

మిగతా 2లో..



## శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

- మాడ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి దర్శనం



**తిరుమల, మేజర్ న్యూస్:** కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో ఆదివారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుండి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ ఏడాదికోసారి

మిగతా 8లో..



## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9 .30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

మిగతా 2లో..

5లో



## నారావారిపల్లెలో నారా రోహిత్ దంపతులు

## నేడు డయల్ యువర్ సిఎండి

### మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్

వివరాలు 2లో



8లో.

## జయహో "బాహుబలి" ఎల్‌విఎం 3

బాహుబలి' ద్వారా అమలుచేసిన అతిపెద్ద మిషన్లలో ఇది ఐదోవది

## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి, మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చు నని లేదా 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు డయల్ యువర్ సిఎండి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో మొట్టమొదటిసారిగా డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, వైయస్సార్ కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు నంబరు: 8977716661కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి 12గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, వినియోగదారులు 9133331912కు చాట్ చేయ డం ద్వారా కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.



## పుంగనూరులో ట్రాఫిక్ కష్టాలు

మొదటిపేజీ తరువాయి

బస్టాండ్ కూడలి లో ఫుట్ పాత్ పై తమలపాకుల అంగళ్లు, పూల షాపులు, గోకుల్ సర్కిల్లో బట్టల దుకాణాలు, ఎం. పీ .డీ. ఓ కార్యాలయం ముందు, అంబేద్కర్ సర్కిల్ పరిధిలో టీ దుకాణాలు, తాజ్ మహల్ రోడ్డు ద్విచక్ర వాహనాలు రిపేర్ షాప్ లు, మదనపల్లి రోడ్ లో ఫుట్ పాత్ వ్యాపారాలు అత్యధికంగా జరుగుతున్నాయి. ప్రజలు నడిచి వెళ్లేందుకు వీలు లేకుండా ఫుట్ పాత్ లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని వాటిని తొలగిస్తే తప్ప పాదచారులకు ఉపశమనం కలగదని పట్టణ ప్రజలు మేజర్ న్యూస్ కు తెలిపారు. మున్సిపల్, పోలీస్ అధికారులు ట్రాఫిక్ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



## ఆంగ్లబాష సామర్ధ్యాన్ని పెంచే వినూత్న కాన్ఫ్లుయన్స్

### స్పార్క్ ఆఫ్ ది ఇయర్ గా సంజయ్ ఆచారి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆంగ్లబాష సామర్ధ్యాన్ని పెంచి ఉన్నత విద్య ఉపాధి అవకాశాలను పెంపొందించాలని కాన్ఫ్లుయన్స్ పేరిట వినూత్న కార్యక్రమాన్ని ఆదివారం ఎల్.ఐ.సి రోడ్లోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి.కామ్, బి.ఎస్సీ, బి.బి.ఎ, బి.సి.ఎ. విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో ఫిక్షన్ డిక్షన్, టాక్స్ టాక్, లిజన్ అప్, ఇంక్రాఫ్ట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమారల్డ్స్ డైరెక్టర్లు విశ్వనాథ్, గిరిధర్లు విచ్చేసి, తమ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఉన్నతశిఖరాలను అధిరోహించడానికి ఇలాంటి పోటీలు నిర్వహిస్తునట్లు, ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు తరచూ పాల్గొనాలని సూచిస్తు, నిర్వాహకులను అభినందించారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఇందులో విజేతలుగా టాక్ ది టాక్ యోగ విజ్ఞరాజ్ ఫాహద్,లిజన్ అప్ లో మన్వితసాయి, శిరీష ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. అలీ, ఫిక్షన్ డిక్షన్ సంజయ్ ఆచారి, రాహితి ఇన్క్ క్రాఫ్ట్ శ్రీవంత్, జారా హబీబా స్థానాలు సాధించారు. ఈ పోటీలలో స్పార్క్ ఆఫ్ ది ఇయర్‌గా సంజయ్ ఆచారి నిలిచాడు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ డైరెక్టర్ మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు, నాథముని, ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపకురాలు వసుంధర, భానుశ్రీ, రమేష్, భానుకిరణ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ జిల్లాలో మొదటి స్థానంలో కుప్పం



**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రతి నెల వృద్ధులకు వికలాంగులకు అందించే పింఛన్లు పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో మొదటి రోజే 98% పంపిణీ పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానం సాధించామని కమిషనర్ తెలిపారు.కుప్పం పురపాలక సంఘం పరిధిలో నవంబర్ -2025 సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మొత్తం 5362 ఉండగా ఇందులో మొదటి రోజే 98 శాతం పూర్తి చేసి జిల్లాలోని మొదటి స్థానం సాధించామని తర్వాత రెండు మూడు స్థానాల్లో నగిరి మున్సిపాలిటీ మరియు శాంతిపురం మండలాలు ఉన్నాయని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో మొదటి స్థానం సాధించడానికి కృషి చేసిన పెన్షన్ పంపిణీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు. పెన్షన్ పంపిణీకి సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందించినటువంటి మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ కు,గౌరవ కౌన్సిలర్లకి ఇతర ప్రజాప్రతినిధులకు మున్సిపల్ కమిషనర్ ధన్యవాదాలు తెలియజేసారు.

## జర్నలిస్ట్ సాంబశివాచారి కుటుంబాన్ని ఆదుకుంటాం..ఏపీడబ్ల్యూజేఎఫ్



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షుడు , రాజ్ న్యూస్ రిపోర్టర్ సాంబశివచారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు హామీ ఇచ్చారు ప్రమాదంలో మరణించిన సాంబశివాచారి పార్థివదేహని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తాత్కాలిక ఉపశమనం కింద యూనియన్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీరజక్షలు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజులు, నియోజకవర్గ సెక్రటరీ దేవరాజులు జిల్లా సహాయ కార్యదర్శిలు జయప్రకాష్ విజయ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి బాలాజీ సివిఆర్ పార్ధు నాగరాజు అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విలేఖరి మృతి పట్ల మాజీ ఉపముఖ్యమంత్రి సంతాపం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాజ్ టీవీ రిపోర్టర్, సాంబశివ ఆచారి మృతి పట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ యుగంధర్ మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, రాజా ,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, హేమంత్ రెడ్డి, చంద్రమౌళి, రాము, పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, చెందు రాజు, చిట్టి బాబు నాయుడు, లోకనాథ్ రెడ్డి, నిధి, స్నేహితులు బంధువులు స్థానిక విలేకరులు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

## రాజ్ న్యూస్ రిపోర్టర్ మృతి దిగ్భ్రాంతిని కలిగించింది



### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాజ్ న్యూస్ రిపోర్టర్ సాంబశివా ఆచారి మృతి దిగ్భ్రాంతిని కలిగించిందనిచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాన్యూస్ మాజీ రిపోర్టర్ మోహన్ దాస్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ముగిసిన విజిలెన్స్ అవేర్నస్ వీక్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జాతీయ సంస్కృత వర్సిటీలో గత వారం రోజులుగా జరిగిన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యాక్రామనికి ముఖ్య అతిధిగా తుడా ఛైర్మన్ డాక్టర్ దివాకర్ రెడ్డి హాజరై అవినీతి నిరోధక అవగాహన వారోత్సవం ప్రత్యేకించి సమాజాన్ని ఏవిధంగా అవినీతి రహితంగా నిర్మించాలో, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో భారతదేశ వెన్నెముక అయిన యువత పాత్రపై సుదీర్ఘంగా వివరించారు. ప్రత్యేకించి యువత అవినీతిని నిర్మూలించడానికి నడుం బిగించాలని, నీతినిజాయితీతో జీవితంలో ప్రతి ఒక్కటిని కష్టపడి సాధించాలని సూచించారు. విద్యార్థులు సమాజం పట్ల గౌరవం కలిగి, అధ్యాపకులను గౌరవిస్తూ, తల్లిదండ్రులను బాధ్యతగా చూస్తూ, ఉత్తమపౌరులుగా ఎదగాలని సూచించారు. ఎస్వియూ రెక్టార్ ప్రొ.సి.హెచ్ అప్పారావు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మిస్తూ, భావిభారతాన్ని ఉన్నత మార్గంలో నిలపడం యువత బాధ్యతని తెలియజేశారు. విసి ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా విజిలెన్స్ అవేర్నెస్ వీక్ నిర్వహిస్తూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడంలో యువత ప్రాతను తెలియజేశామన్నారు. అనంతరం ఈ వారోత్సవంలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలకు అతిథులుచే బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎ.చారుకేష్, డా.ఎ.శేఖర్ రెడ్డి, ప్రొ.సత్యనారాయణాచార్య, ప్రొ.రజనీకాంత్ శుక్ల, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా రోహిత్ దంపతులకు శుభాకాంక్షలు

### – ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కుమారుడు సినీ హీరో నారా రోహిత్ ఇటీవల ముఖ్యమంత్రి దంపతుల చేతులు మీదుగా హైదరాబాదులో వివాహం జరిగింది. స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేసిన సందర్భంలో శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు ఇంటి వద్ద కలిసి పుష్ప గుచ్చం అందించి నూతన వధూవరులైన నారా రోహిత్ శిరీషలకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. అనంతరం శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి నూతన దంపతులు, ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు నందమూరి రామారావు బసవతారకం విగ్రహాలకు ఖర్జూర నాయుడు అమ్మనమ్మ దంపతులు సమాధులకు నారా రామమూర్తి నాయుడు శృతి వనంలో పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. నారా రోహిత్ శిరీష దంపతులు శ్రీకాళహస్తికి దైవదర్శనం కోసం వస్తారని వారు ఇటీవల శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా నియమించబడిన పుట్టపర్తి వాసి లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారంలో పాల్గొని హోటల్ ఎంజిఎం గ్రాండ్ నందు ఆతిథ్యం తీసుకుని అనంతరం గుంటూరు లోని నారా రోహిత్ భార్య శిరీష గ్రామానికి చేరుకుంటారు.

## విద్యార్థిని ఆత్మహత్య



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం చల్లా వారి పల్లి గ్రామానికి చెందిన చంగల్రా యప్ప కుమార్తె లావణ్య పలమనేరు మధు కాలేజీలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్స రం చదువుతోంది. ఆదివారం చల్లా వారి పల్లి గ్రామం సమీపంలోని మునీశ్వరస్వామి గుట్టలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థి తండ్రి తండ్రి చెంగల్రాయప్ప ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ఆస్పత్రికి తరలించారు. కాగా లావణ్య మరణానికి మండలంలోని మారపల్లి గ్రామానికి చెందిన ఎంబీఏ విద్యార్థి కారణమని మృతురాలు తండ్రి ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారని తెలిసింది.

# గాండ్ల కులస్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్తీక వన సమారాధన

## కార్తీక మాసం ఆధ్యాత్మికతకు సోపానం: కందాటి రామిశెట్టి



**చిట్టమూరు మేజర్ న్యూస్** శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా గాండ్ల కులస్తుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఆదివారం గూడూరు నియోజకవర్గ గాండ్ల కులస్తులు కందాటి రామిశెట్టి, కందనూరు వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో కోట మండలం చిట్టేడులోని రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో కార్తీక సమారాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం ఆధ్యాత్మికతకు సోపానమని, కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కందాటి రామిశెట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివలింగా లకు రుద్రాభిషేకం,క్షీరాభిషేకం,హోమం, విశేష పూజలు, అలంకారాలు నిర్వహించారు. శివనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్తీక వనభోజన కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల గాండ్ల కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుల బంధువులందరి ఆత్మీయ కలయికతో ఐకమత్యాన్ని చాటి కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని యాటా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందనూరు రమణయ్య, తిరుపతి హర గోపాల్, యారం మంజులమ్మ, తత్తూరు చంద్రశేఖర్,దుడ్డు ప్రసాద్,తిరుపతి నాగరాజు,దుడ్డు నరేంద్ర, డాక్టర్ ప్రకాష్,ఈదురు గంగాధరం,యారం శివకుమార్, బోధనపు బాలసుబ్రమణ్యం,గాండ్ల కులస్తుల మిత్రులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** లయన్స్ క్లబ్ వైజేపీ, టౌన్ & వెస్ట్ క్లబ్స్ సేవ కార్యక్రమాలలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం రెడ్ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్ సూరబత్తిన సుబ్రహ్మణ్యం జంయతి సందర్బంగా 30 మంది వికలాంగులకు దుస్తులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం కుమారుడు సాయి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ ఆదిశేషా రెడ్డి వైస్ డిస్ట్రిక్ గవర్నర్ ఎంజెఎఫ్ లయన్ ఆర్‌వి రావు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శ్రీనివాస్ యాదవ్, వైజేపీ క్లబ్ సెక్రటరీ లయన్ మురళి కృష్ణ, ట్రెజరర్ లయన్ గోపినాథ్ రెడ్డి మరియు క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ మురళి నాయుడు, పాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ గురునాధం, ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మనోజ్ కుమార్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్‌ఎల్‌ఎన్ స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మురళి రాజు, లయన్ శివరాం, లయన్ రాజేంద్ర ప్రసాద్, లయన్ వేణు రెడ్డి, లయన్ ఎస్‌కె ఇంతియాజ్, లయన్ ఐ కావేరి, లయన్ ప్రభావతి, లయన్ వాణి మరియు సూళ్లూరుపేట క్లబ్ సభ్యులు పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అప్పారావు, లయన్ గల్లా సురేష్, దివ్యాంగుల ప్రెసిడెంట్ జనా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కృపట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు రెండవ పట్టణం అడవి కాలనీ నందు ఉన్న గాడ్స్ లవ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆశ్రమంలో కృప సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆదివారం మద్యాహ్నం కాసా రామ్మూర్తి రెండవ వర్ధంతి పురస్కరించుకుని కుటుంబ సభ్యులు సురేంద్ర, విజయమ్మ, సహాయ సహకారాలతో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని దివ్యాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అత్తి మంజూరి గోపాల్ పెరిమేటి చెంచయ్య, కోడి.శివ,వాసు మరియు గాడ్స్ లవ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంత బాధితులను ఆదుకోండి-అమ్మ ఫౌండేషన్



**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం తూపిలి పాలెం సముద్రం సముద్రం ఒడున్న నివసిస్తున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వప్న సూచించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తూపిలి పాలెం సముద్రం ఒడ్డున 9 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరిని పట్టించుకుని దాఖలు ఇప్పటివరకు లేవని ఆమె తెలిపారు, ఫౌండేషన్ ద్వారా వీరికి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు, సముద్రం ఒడ్డున నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు రేషన్ తో పాటు నిత్యవసర సరుకులు అందలేదన్నారు, వీరు ఇక్కడే నివసిస్తున్న ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ప్రభుత్వ అధికారులు గుర్తించి గిరిజనలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చేలా చేయాలని ఆమె ప్రభుత్వ అధికారులు ను కోరారు.

## పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంఎల్ఏ

**గూడూరు, మేజర్‌న్యూస్** పట్టణం పరిధిలో జరుగుతన్న అబివృద్ధి పనులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పరిశీలించారు. ఆదివారం ఉదయం పురపాలక సంఘం అధికారులు, పార్టీ నాయకు లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతో కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న నియోజకవర్గాన్ని కూటమి ప్రభుత్వంలో ఆ లోటు లేకుండా పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలోని రైల్వే స్టేషన్ నుంచి జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వరకు నూతనంగ ఏర్పాటు చేయబోతున్న సెంట్రల్ లైటింగ్ పనులను సమీక్షించారు. వాటర్ ట్యాంక్ వివేకానంద రోడ్డు వద్ద అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వరావు, చంద్రమైళినాయుడు, సునీల్, పార్వతయ్య నాయకులు కార్యకర్తుల పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికురాలికి సన్మానం



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం పారిశుద్ధ్య మహిళా కార్మికురాలుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన మందా రామమ్మను ఘనంగా సన్మానించారు. అక్టోబర్ 31న పదవి విరమణ చేసిన రామమ్మకు ఆదివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో తోటి పారిశుద్ధ్య కార్మికులు సి.ఐ.టి.యు కార్యాలయంలో సన్మానం చేశారు. ఈకార్యక్రమం భూలోక మురళి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, ముఖ్య అతిథులుగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా కోటేశ్వరరావు, వడ్డిపల్లి చెంగయ్య హాజరయ్యారు.

# నగరపాలకలో పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం బాలిరెడ్డి పాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో డీఎస్సీ 2025 లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఆత్మీయ అభినందన పూర్వక సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలయ ధర్మకర్త కొడవలూరు దామోదర రెడ్డి చేతుల మీదుగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా దామోదం రెడ్డి మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుదని, సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించడం చాలా సంతోషకరమైన విషయమని,సమాజానికి దిక్సూచిగా, మార్గనిర్దేశకులుగా, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే అరుదైన అవకాశం ఉపాధ్యాయులకు ఉన్నదని అటువంటి అత్యుత్తమమైన ఉపాధ్యాయులు విజ్ఞాన బోధను కలిగించాలన్నారు. కార్యక్రమంలో శ్రీరామసేన అధ్యక్ష కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డ,పోలిపాటి శివకుమార్, వంశీ,శేఖర్,వినయ్,మోహన్,తేజ,రాజేష్ సంస్థ ప్రతినిధులు కోన సాయిబాబు, దీవి అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమీషన్‌ను ఏర్పాటు చేయాలి \ - పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పి ఆర్ సి, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలని పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గిరింపేట ప్రభుత్వ మునిసిపల్ హైస్కూలు నందు పి ఆర్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపడితే టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ రద్దు చేస్తామని ప్రకటించారు, వాస్తవానికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ఏ శాఖకు లేని విధంగా ఉపాధ్యాయ ఉద్యోగం నియామకాలకు సంబంధించి టెట్ పరీక్ష నిర్వహించడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల కాలం పూర్తవుతున్నప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయులకు పి ఆర్ సి, ఐ ఆర్ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేంతవరకు పి ఆర్ టి యు తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు గౌరవాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకాచారరి, జిల్లా అధ్యక్షులు కన్నన్, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి, నాయకులు జి. వి.రమణ, వాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గాండ్లకుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యం

**ఏజీటీయుపీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ**
**ఐక్యమత్యంతో ముందుకు సాగితే అన్ని సాధ్యమే**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గాండ్ల కుల అభివృద్ధికి అలాగే గాండ్ల కులం నుండి ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ, ఫంక్షనర్ల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ పెన్షనర్ల సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కార్తీకమాస ఆత్మీయ తస్కార మహా సభను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గాండ్ల తెలికులు అభ్యున్నతి కోసం, ఆ కులంలోని రాష్ట్రవ్యాప్తంగా వివిధశాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలకు సంబంధించి నిరంతరం తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. గాండ్ల కులస్తులకుగాని గాండ్ల కులఉద్యోగులకు గాని ఎలాంటి సమస్య ఎదురైన రాష్ట్ర కార్యవర్గ దృష్టికి తీసుకు వస్తే అందరూ కలిసికట్టుగా పోరాడి ఆసమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే మన కులంలో ఉన్న పిల్లలను ప్రోత్సహించేందుకు వారికి సంఘం ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహ



బహుమతులు, విధినిర్వహణలో ఉత్తమప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు ఇవ్వడం అభినందనీయంగా ఉందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, చిత్తూర్ నగరపాలక సంస్థ 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి మాట్లాడుతూ కుల సంఘాలు అందరికీ ఉంటాయని అయితే ఆ కులాలలో ఉన్నవారు వారి కులాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే అందరూ కలిసి ఐక్యమత్యంతో ముందుకు వస్తేనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మన మందరం కలిసి ఉంటే మన కులానికి సంబంధించిన కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసి తద్వారా మన కుల వృత్తితో పాటు ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. కుప్పం రెస్కోచైర్మన్ ప్రతాప్, గాండ్ల కుల సంఘ ప్రధానకర్త గిరి, మాజీ శాసనసభ్యులు బగ్గిడి గోపాల్‌లు మాట్లాడుతూ కులాలకు సంబంధించి ఏర్పాటు చేసిన కార్పొరేషన్లో గాండ్లకులానికి కూడా కేటాయించిన కార్పొరేషన్ ద్వారా మన కులఅభివృద్ధికి అదే విధంగా కులంలోని కులవృత్తి చేసుకునే వారిని ఆదుకునేందుకు తామందరూ ముందుంటామన్నారు. ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని ఆ కార్పొరేషన్లో కూడా కులసంఘం ప్రతినిత్యం వహించి కుల సంఘాలలో ఒకరిని కార్పొరేషన్కు చైర్మన్గా కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రభుత్వం ఎంపిక చేస్తుందని అందులో కూడా మన కులం కోసం పాటుపడే సంఘాలకు ప్రాముఖ్యతను అందించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



సొంత నియోజకవర్గంలో గాండ్లకులానికి చెందిన వ్యక్తిగా తనకు రెస్కో చైర్మన్గా అవకాశం ఇచ్చారని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మన కుల అభివృద్ధికి కావలసిన చేయూతలను అందించే విధంగా ముఖ్యమంత్రికి అవసరమైన సిఫార్సులు చేస్తానని ప్రత్యేకంగా రెస్కో చైర్మన్ ప్రతాప్ తెలిపారు. కలిసికట్టుగా పనిచేస్తే అది ఏ పనైనా విజయం సాధించక తప్పదని అలాంటప్పుడు మన కులాన్ని దేశవ్యాప్తంగా గుర్తించేందుకు మన మందరం ఐక్యమత్యంతో ఇప్పటి నుండే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం గాండ్ల కులంలోని పదవ తరగతి ఇంటర్మీడియట్, విధి నిర్వహణలో నైపుణ్యత, వ్యాపార రంగంలో అభివృద్ధి కనబరిచిన వారికి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు . ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ పలమనేర్ బాలకృష్ణ, చంద్రశేఖర్ శెట్టి, రెస్కో కుప్పం డైరెక్టర్ తులసినాథ్, పలమనేర్ పురపాలక సంఘ కౌన్సిలర్ కోదండరామయ్య, సంఘ రాష్ట్ర ట్రెజరర్ హేమాద్రి, సంఘ జిల్లా అధ్యక్షులు ఏఆర్ కుమార్, రిటైర్డ్ తాసిల్దార్ అమరేంద్రబాబు, మోహన్ శెట్టి పాల్గొన్నారు.

# ప్రయివేటీకరణ పేరుతో వైద్యారోగ్య రంగం నాశనం

**మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి**
**కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డ పాదర్తి హరనాథ్ రెడ్డి**
**ఇది పూర్తిగా ప్రజావైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడమే... మండల మహిళా అధ్యక్షురాలు మౌనిక రెడ్డి**





**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజలకు వైద్య విద్య, వైద్యం దూరం చేయవద్దని మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఓజిలి మండలంలోని మాచవరం గ్రామంలో సర్పంచ్ మండలం మహిళా అధ్యక్షురాలు పిండుకూరుమౌనికరెడ్డి, వైకాపానాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగామాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మాచవరం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలు సేకరించారు. వారు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం, విద్య అందకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలనుతిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తుపాను సమయంలో రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోకపోవడం విచారకరమన్నారు. పేదలంటే చంద్రబాబుకు ఎందుకంత చులకన అర్థం కావడంలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి వైఫల్యం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తన అనుచరులకు ప్రభుత్వ మెడి కల్ కాలేజీలను అప్పజెప్పి తద్వారా వేలకోట్లు దండుకోవాలని చూస్తున్నద్రోహి చంద్రబాబు అని ప్రైవేటీకరణకు వ్యతిరేకం గాప్రజాఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కోటిసంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్‌కు అందిస్తామని నవంబర్ 4న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంధ విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. సర్పంచ్ మండలం మహిళా అధ్యక్షురాలు పిండుకూరు మౌనికరెడ్డి, వైకాపా నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, మండలం మహిళా అధ్యక్షురాలు పిండుకూరు మౌనిక రెడ్డి, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, కొత్త చెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి, కుండా శేఖర్ రెడ్డి ముంగర వెంకు రెడ్డి పల్లంపర్తి రాజారెడ్డి, కొల్లూరురవి, వెడిచర్ల, వాసు కరణం లక్ష్మమ్మ మాచవరం వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, మాచవరం యూత్ పాల్గొన్నారు.

# అవగాహనతో పక్షవాత నిర్మూలనకు దోహదం : డా.జి.వి.సంపత్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పక్షవాత వ్యాధి పట్ల అవగాహన కలిగి ప్రాథమిక స్థాయిలోనే వైద్య చికిత్స అందించడంతో ఆ వ్యాధిని నిర్మూలనకు దోహదంపడుతుందని నరువి హాస్పిటల్ చైర్మన్ డా.జి.వి.సంపత్ తెలియజేశారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా వేలూరు నరువి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు వాకథాన్ 2025 నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జివి సంపత్ అధ్యక్షతన వేలూరు నగర మేయర్ సుజాత




ఆనంద్ కుమార్ సమీక్షంలో వేలూరు ఎమ్మెల్యే పి.కార్తికేయన్ ముఖ్య అతిథిగా హాజరై వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 500 మందికి పైగా పక్షవాతం గురించి అవగాహన కల్పించే బ్యానర్లు పట్టుకుని వాకథాన్‌లో పాల్గొన్నారు. నరువి హాస్పిటల్ చైర్మన్ డా.జి.వి.సంపత్ మాట్లాడుతూ నేడు అనారోగ్యానికి కారణమయ్యే జంక్ ఫుడ్, డ్రగ్స్, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కారణాల వల్ల నేటి యువత ఎక్కువగా పక్షవాతం బారిన పడుతున్నారు. కావున ఆ వ్యాధి నివారణకు అవసరమన్నారు. అందుచేత ప్రజలందరికీ పక్షవాత దినోత్సవం సందర్భంగా అవగాహన వాకథాన్‌ను నిర్వహించామన్నారు. ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే మార్గాలను వదిలిపెట్టాలి అని విజ్ఞప్తి చేశారు. వేలూరు కోట మైదానం నుంచి ప్రారంభమైన ఈ వాకథాన్ గాంధీ విగ్రహం, పాత బస్టాండ్ రోడ్డు ద్వారా నరువి హాస్పిటల్ వద్ద ముగిసింది. ఈ పక్షవాతం అవగాహన వాకథాన్‌లో నరువి హాస్పిటల్ వైస్ చైర్మన్ అనితా సంపత్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్, న్యూరాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ చిత్తంబలం, వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, నరువి హాస్పిటల్ వైద్యులు, నర్సులు, వైద్యసిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అగస్తేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ధ్వజారోహణం

**ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఉత్సవాలు సందర్భంగా గురువారం అగస్త్యేశ్వర స్వామివారిని వేకువజామున ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి మేల్కొలిపి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి విభూది, చందన, కుంకుమ, పలు రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. వేద మంత్రాలతో గణపతి హోమం నిర్వహించి, పూర్ణాహుతి సమర్పించారు. భక్తుల చేతుల మీదుగా గోపూజ నిర్వహించారు. కలశస్థాపన, మండపారాధన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త చేతుల మీదుగా ధ్వజారోహణం నిర్వహించారు. రాత్రి మాడవీధులలో సింహ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త రఘురామిరెడ్డి, మొగిలి వంశస్థులు, స్థానికులు పాల్గొన్నారు. తొండవాడ స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నవంబరు 2నుంచి 10వ తేదీ వరకు రుద్ర పాదాల ముక్కోటి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆదివారం



అంకురార్పణ, కలశస్థాపన, మండపారా ధన, గణపతి హోమం, ధ్వజారోహణం, పూర్ణాహుతి జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై వినాయకస్వామి విహరించారు. 3న ఉదయం మయూర వాహనంపై సుబ్రమణ్యంస్వామి, రాత్రి సింహ వాహనంపై ఆనందవల్లీ అమ్మవారు, 4న ఉదయం శేష వాహనం, రాత్రి భూత వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు. 5వతేదీ రాత్రి నంది వాహనంపై, 6న కామధేను వాహనంపై, 7నసూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై, 8న కల్పతరువు వాహనంపై, 9న నంది, రావణాసుర వాహనాలపై స్వామిఅమ్మవార్లు దర్శన మిస్తారని ఆలయ ధర్మకర్త మొగిలి రఘునాథరెడ్డి వివరించారు.

# నారావారిపల్లికి చేరుకున్న నారా రోహిత్ దంపతులు

**తండ్రి, అవ్వ తాతల సమాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన దంపతులు**

**సాంప్రదాయ బద్ధంగా నాగాలమ్మకు పూజలు నిర్వహించిన నారా రోహిత్ దంపతులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కుమారుడైన సినీ హీరో నారారోహిత్‌కు ఇటీవల వివాహం చేసుకున్న విషయం విధితమే. వివాహం చేసుకున్న తర్వాత నారా రామ్మూర్తినాయుడు కుమారుడు నారా రోహిత్, శిరీష దంపతులు ఆదివారం తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారి పల్లికి విచ్చేశారు. నారావారిపల్లెలో నూతనదంపతులకు సమీప బంధువులు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు పుష్పగుచ్చాలతో అభినందించారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, ఇతర టిడిపి నాయకులు నూతన దంపతులకు స్వాగతం పలికారు. సంప్రదాయంగా నారా రోహిత్, శిరీష దంపతులు స్వగ్రామంలోని నివాసములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులదేవత అయిన నాగాలమ్మ వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. గ్రామ దేవతకు ప్రత్యేకంగా పూజలు చేశారు. పలువురి వద్ద ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం తన తండ్రి అయిన నారా రామ్మూర్తి నాయుడు సమాధి వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. అక్కడే ఉన్న నారా ఖర్జూర నాయుడు, అమ్మణమ్మల సమాధులకు నారా రోహిత్ దంపతులు పూజలు నిర్వహించారు.

**తిరుపతి గంగమ్మ ఆశీర్వాదం....** నారావారిపల్లికి విచ్చేసిన నూతన దంపతులు నారా రోహిత్, శిరీషలకు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం ఆలయం నుంచి ఆలయచైర్మన్ మహేష్ యాదవ్ తీర్థప్రసాదాలు తీసుకొని వచ్చి అందజేశారు. నారావారిపల్లి విచ్చేసిన దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలు చేసి అభినందించారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో టవర్‌క్లాక్ వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు

**ఐసిసి మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ప్రత్యక్ష ప్రసారం... ఉత్సాహంగా చూస్తున్న ప్రజలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టవర్ క్లాక్ సమీపంలో ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్ టోర్నమెంట్ను ప్రజలు వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కేంద్రం చంద్రగిరి పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ లో ప్రజలు ఉత్సాహంగా వీక్షిస్తున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టవర్ క్లాక్ వద్ద భారీ ఎల్ఈడి స్క్రీన్, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగింది. మ్యాచ్‌ను వీక్షించేందుకు మండల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారత్– సౌత్ ఆఫ్రికా మహిళల మధ్య జరుగుతున్న మహిళల క్రికెట్ వరల్డ్‌కప్ 2025 ఫైనల్‌ను ప్రత్యక్షంగా చూడటానికి ప్రజల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళా జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.








## అమ్మా..నాన్న... నన్ను క్షమించండి..

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య





**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అమ్మా.. నాన్న... సారీ మిమ్మల్ని వదిలి వెళ్ళిపోతున్నాను నన్ను క్షమించండి.. డాడీ నాకు బతకాలని లేదు.. నావల్ల నువ్వు చాలా బాధ పడ్డావు... సారీ డాడీ.. ఆ పిల్ల నన్ను చాలా నమ్మించింది. నాతోనే ఉంటానని చెప్పింది. నన్ను మోసం చేసింది. నావల్ల కావడం లేదు డాడీ... మీ కోసం బతకాలని ఉంది. కానీ నావల్ల కావడం లేదు సారీ డాడీ.. అందరిని వదిలిపెట్టి వెళ్ళిపోతున్నాను సారీ... అంటూ ఓ సూసైడ్ నోట్‌ను రాసి మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పెనుమూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు విరాళాలు ఉన్నాయి. పెనుమూరు మండలం తిరీవిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని విడిదిపల్లి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు అరవింద్(17) యువకుడు ఆదివారం తన నివాసంలో ఎవరులేని సమయం చూసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనను చూసిన కుటుంబీకులు అరవింద్‌ను హుటాహుటిన పెనుమూరు సామాజి ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అయితే అప్పటికే అరవింద్ మరణించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ మేరకు పెనుమూరు ఎస్ఐ వెంకటనరసింహ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## మృతునికి నివాళులర్పించిన చెంచయ్యనాయుడు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన కందాటి శ్రీనివాసులురెడ్డి ఆదివారం మృతిచెందారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు అమ్మపాళెంవెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.



# వైభవంగా జితేంద్ర (జిత్తు) జన్మదిన వేడుకలు

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ప్రముఖవ్యాపారవేత ప్రజా సేవకుడు చిత్తు జ్యువెలర్స్ అధినేత జితేంద్ర అందరివాడని ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషదాయమని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. ఆదివారం జిత్తు జ్యువెలరీషాపులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన్ని సాలువా కప్పి గజమాలతో సత్కరించి అభినందించారు. నేడు వ్యాపార ధ్యేయంగా పనిచేసేవారు సమాజసేవలో పాల్గొనడం అరుదుగా చూస్తుంటామన్నారు వ్యాపారంలో రాణిస్తూ వ్యాపారంతో సంఘం ఏర్పాటు చేసి అందులో కీలకపదవి అలంకరించి వారికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ సేవారంగంలోనూ రాణిస్తున్న వారికి అభినందనలు అన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు మాట్లాడుతూ సమాజసేవలో ఉన్న ప్రతి ఒక్కరిని అభిదిం చాలని, అలాగే వ్యాపారస్తులు కూడా తనవంతు సహాయపడాలని కోరారు. బంగారు, డైమండ్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, బాబు చిన్న, శివ, చందు, కిషోర్, మహేష్ మునిశ్రీధర్ పాల్గొన్నారు.





# ఘనంగా ముగిసిన బాలోత్సవం

**ఆకట్టుకున్న పిల్లల నృత్య ప్రదర్శనలు**

**వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీగోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన బాలోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బాలోత్సవం పిల్లల సందడి కేరింతలతో కోలాహలంగా మారింది. ఈ బాలోత్సవానికి వ్యవస్థాపకులు మల్లారపు నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ బాలోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందని 11వేలమంది విద్యార్థులు ఈ బాలోత్సవంలో పాల్గొనడం జరిగిందన్నారు. మరోఏడాది మరింత ఉత్సాహంతో బాలోత్సవం చేయడానికి నేటి పిల్లలు ఊపునిచ్చారన్నారు. ముగింపు సమావేశానికి సాకం నాగరాజ, గార్లపాటి దామోదర నాయుడు, జి.ఎన్.రెడ్డి, ఏనుగు అంకమనాయుడు, మణికంఠ పాల్గొని ఇంతమంది పిల్లలను ఇక్కడకు చేర్చి ఇన్ని కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆదివారం మొత్తం 18 అంశాల్లో వివిధ పోటీలు నిర్వహించారు. అందులో 6 సాంస్కృతిక వేదికల్లో నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. నిత్యం పుస్తకాల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు ఈ బాలోత్సవం ఒక ఆటవిడుపని, బాల్యదశ కల్మషమెరుగనిదని, పిల్లల సృజనకు బాలోత్సవం మంచి వేదికన్నారు. తిరుపతి వేదికగా జరిగిన 4వ బాలోత్సవంలో 250 పాఠశాలలు 10,000 మంది విద్యార్థులు పాల్గొనగా కళ్యాణి పాఠశాల చంద్రగిరి విద్యార్థులు పత్రికా పఠనములో వి.గిరిజ (6వ తరగతి) రెండవ స్థానము, వి.గాయత్రి (6వ తరగతి) మూడవ స్థానము, తెలుగు పదకేళి నందు యన్.గెశ్వంత్ (9వ తరగతి) ప్రథమ స్థానము, మట్టితో బొమ్మలు 2వ స్థానం, కె.తిషిత (5వ తరగతి) మట్టీతో బొమ్మలు 3వ స్థానం, గెలుపొందారు. వీరికి కళ్యాణి పాఠశాల కరస్పాండెంట్ యస్.అయ్యప్పన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం నిర్వాహకులు మల్లారపు నాగార్జున, టెంకాయల దామోదరం, నడ్డి నారాయణ, రెడ్డెప్ప, గురునాథం, మునిలక్ష్మి, మన్నవ గంగాధర ప్రసాద్, నెమిలేటి కిట్టన్న, ప్రసాద్, యువశ్రీ మురళి, పేరూరు బాలసుబ్రమణ్యం, గోవిందయ్య , షాజహాన్ పాల్గొన్నారు.











## విలేఖరికి ఫోన్ ద్వారా ప్రభుత్వ విప్ సంతాపం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండలంలోని కలికిరిండ్ల వద్ద జరిగి న రోడ్డు ప్రమాదంలో కార్వేటనగరం మండలం ఆర్కే వివిపేట పేటకి చెందిన రాజ్‌న్యూస్ రిపోర్టర్, టిడిపి సభ్యుడు సాంబశివ దురదృష్ట వశాత్తు మరణించిన వార్త తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే క్రమంలో, పార్టీ కార్యక్రమాల్లో సతతంగా చురుకుగా పాల్గొన్న ఆయన సేవలు మరువలేనివి. ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు హృదయ పూర్వక సంతా పం తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన మోహన్ దాస్ త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని సంతాపంలో గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు. రాష్ట్ర కాలుష్య నివారణ డైరెక్టర్ నాగేశ్వరరాజు సంతాపం తెలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## టీం ఇండియా విక్టరీ కోసం పూజలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచ కప్ ఫైనల్లో టీం ఇండియా మహిళల జట్టు విజయం సాధించాలని కుప్పం తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ఆదివారం పూజలు జరిగాయి. అమ్మవారి ఆశీస్సులతో ఘనవిజయం సాధించాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్ బాబు , గోపీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంద్ర శేఖర్, లైయాన్స్ క్లబ్ మహేష్, నరేష్, మహిళలు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి సత్కారం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా



నియమితులైన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని రామచంద్రాపురం మండలం అనుప్పల్లి, పంచాయతీకి చెందిన యువకులు, పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు ఆదివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని కలిశారు. గజ మాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, యువనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మలకుంట గ్రామ సమీపంలో ఆదివారం విద్యుత్ షాక్ తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని నేలపల్లి గ్రామానికి చెందిన చారాల నారాయణప్ప కుమారుడు హరిబాబు ఆదివారం ఉదయం బొమ్మల కుంట సమీపంలోని పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా విద్యుత్ షాక్ గురై మరణించాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ మేరకు పెద్ద పంజాణి పోలీసులు కేసు నమోదు చేశారు.



## ఆషా ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్న రేణిగుంట మండలం కొత్తపాలెం ఎస్టీ కాలనీ లోని గిరిజనులకు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో అమెజాన్, డొనేట్కార్ట్ సౌజన్యంతో బియ్యం, దుప్పటి, పది రకాల నిత్యావసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. జూలియన్ రాజు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లోని గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అమెజాన్, డొనేట్కార్ట్ వారి దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. వెంటనే స్పందించిన వారు అత్యవసర వరద సహాయంగా నిత్యవసర సరుకులను పంపించారని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆషా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, సిబ్బంది శ్రీనివాసులు, కిరణ్‌లు పాల్గొన్నారు.

## మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించాలని పూజలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఉమెన్స్ ఫైనల్ మ్యాచ్లో భారత్ మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించాలని చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కావలి వారి పల్లి పంచాయతీ టిడిపి మహిళా నాయకురాలు, కృష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలో ఆదివారం



స్థానిక వినాయక గుడి నందు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ విజయ, లక్ష్మీదేవి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ, సీసీ రోడ్డు ప్రారంభం

### ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా, ఇళ్ళు ఇస్తాం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసాఫించన్ పంపిణీతో కూటమి ప్రభుత్వం పేదలకు, బాధితులకు చేయూతను అందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. నవంబర్ ఒకటవ తేదీని పురస్కరించుకొని శనివారం కేవిబి.పురం మండలం దిగువ పుత్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదగా అందించారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదగా భూమి పూజ చేశారు. తదుపరి గ్రామంలో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి పట్టాతో



పాటు ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఇల్లు లేని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నారా రోహిత్ దంపతులకు గంగమ్మ ప్రసాదాలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నారావారిపల్లెకు విచ్చేసిన ప్రముఖ సినీహీరో నారా రోహిత్, సిరి లీలా దంపతులకు ఆదివారం శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, తాతయ్యగుంట గంగమ్మగుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్‌లు తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం నారా రోహిత్ దంపతులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నారా రోహిత్ దంపతులు గంగమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్య సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, తెలుగు యువత నాయకులు రంజిత్ కుమార్, ప్రకాష్, మధు, లోకేష్ పాల్గొన్నారు.



## పరమహంస యోగానంద విద్యాలయంలో కళాతరంగిని నృత్య పోటీలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని ప్రరమహంస యోగానంద విద్యాలయంలో శ్రీకళాతరంగిణి177వ నృత్య పోటీలు ఎంతో చక్కగా, వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గల కుప్పం, శాంతిపురం, వి.కోట పలమనేరులి మొదలైన ప్రాంతాల నుంచి అనేకమంది విద్యార్థులు పాల్గొని వారి యొక్క నృత్య ప్రదర్శన, మిమిక్రి, పాటలు పాడడం ద్వారా ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య జడ్జిలుగా టీ.వి, మూవీ ఆర్టిస్ట్ ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ డాక్టర్ మయూరినాథ్, సీనియర్ ఆర్టిస్ట్ మస్తాన్, సీనియర్ ఆర్టిస్ట్ బాలాజీ చక్కగా నృత్యాలు చేసిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రధానం చేయడం జరిగినది. అదేవిధంగా కళాతరంగిని వ్యవస్థాపకులు రాజేష్ బాబు విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ కలలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, లిఖిత, వీణ, లావణ్య, వనితారాణి, ప్రతాప్, సంపత్, మనో, విశ్వనాథ్, కోటేశ్వరావు, ఆదినారాయణ, శ్రీనివాసులు, గణేష్ విద్యాలయ విద్యార్థులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## షికారీలకు దుప్పట్లు పంపిణీ చేసిన సంఘసంస్కరణకర్త కోటీశ్వర బాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సంఘసంస్కరణ కర్త వై.కోటేశ్వరబాబు షికారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వర్షాకాలం. అందులో చలి తీవ్రత అధికంగా ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ వై.కోటేశ్వరబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ పరిధిలోని ఈశ్వరయ్య కాలనీలో గల షికారులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే ఈ కాలనీలోని పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. కోటేశ్వరబాబు మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అనుభవించిన నాకు పేదల కష్టాలు తెలుసునని చెప్పారు. అందుకే పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో మరింతగా సేవ చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, మస్తాన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా కోటి సంతకాల రచ్చబండ

**బిఎన్.కండ్రిగ, మేజర్‌న్యూస్:** బి.ఎన్. కండ్రిగ మండల వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కె.మణినాయుడు ఆధ్వర్యంలో, సత్యవేడు ఇన్‌చార్జ్ నూకతోటి రాజేష్ పర్యవేక్షణలో కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం ఘనంగా జరిగింది. నాయకులు సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం రైతు విభాగ నాయకుడు జయచంద్ర నాయుడు, వెంకటేశ్వర్లు, నాగూరు అశోక్, ఉగ్గుముడి రాజశేఖర్, కార్యకర్తలు, గ్రామస్తులు



పాల్గొన్నారు. తరువాత బి.ఎన్.కండ్రిగ మండలంలోని కాంచన పుత్తూరు గ్రామంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం, ఈ కార్యక్రమం సీనియర్‌నాయకుడు మాజీ సర్పంచ్ గురవయ్య గ్రామపార్టీ అధ్యక్షుడు సి.చంద్రశేఖర్ గ్రామ సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో గ్రామ ప్రజల మధ్య కొనసాగింది. రాష్ట్ర గ్రీవెన్స్ కార్యదర్శి సాయినాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరి రాకేష్, రాష్ట్ర చేనేతవిభాగ కార్యదర్శి బొప్పన తిలక్ కుమార్, ప్రచార కార్యదర్శి శివ, దేవదాసు రెడ్డి,సర్పంచ్ ఎట్టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాల్, కత్తి సురేష్, శివ,కారణి వెంకటరమణ చెచ్చమ్మ, శివ పాల్గొన్నారు. మిథున్ రెడ్డి ఫాలోవర్ కిరణ్ యాదవ్, వైయస్ ఆనంద్, కారణి వెంకటేష్, కత్తి శివ, సిద్దేశ్వర్, కిక్ వెంకీ, మాడ వెంకటేష్, పి.మణి, బి.వెంకటేష్, డి.గురునాథం, డి.సుబ్రహ్మణ్యం, పి.రాజేంద్ర ఆచారి, తురుపాల్ ఆచారి, డి.భాస్కర్, డి.గంగాధరం, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాశీ బుగ్గ ఘటన బాధాకరం... మాజీ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పలాసలో కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి దర్శనం సమయంలో భక్తులు రద్దీ ఘటనలో భక్తులు మరణించడం బాధాకరమని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ.నాయుడు విచారం వ్యక్తం చేశారు. మృతులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వున్నాను. మృతి చెందిన భక్తులు ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు.

## మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ గెలుపు కోసం పూజలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మహిళల ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్‌లో భారత్ మహిళల



జట్టు గెలపొందాలని కాంక్షిస్తూ చిత్తూరు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం గిరింపేటదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్‌లో భారత మహిళల జట్టు సౌత్ ఆఫ్రికా జట్టుపై విజయం సాధించాలని, భారత జట్టుకు అవసరమైన మనోధైర్యాన్ని ఇవ్వాలని పూజల నిర్వహించారు. ఆలయం ముందు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షురాలు లీలావతి, నగర అధ్యక్షురాలు నలిని, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అనురాధ, మహిళా నాయకులు అరుణ, రాణి పాల్గొన్నారు.

## మహిళలకు పసుపు కుంకుమ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో కార్తీక మాసం సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు జూలుగంటి మురళి ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాలు కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు కొట్టేసాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా దంపతులు అందరికీ శ్రీకాళహస్తి పాలకమండలి అధ్యక్షులు కొట్టేసాయి ప్రసాద్ పసుపు కుంకుమ జాకెట్లు అందజేయడం జరిగింది.



## లోకనాథ నాయుడు జన్మదిన వేడుకలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బి.లోకనాథ్ నాయుడు జన్మదిన వేడుకలను వారి స్వగ్రామం నందు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాలెం మండలం సింగల్‌విండో చైర్మన్ బి.హేమ చంద్ర నాయుడు, పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం గాంధీ వీధిలో నివసించు భాస్కర్ శెట్టి కుమారుడు అజిత్ మరణించిన విషయం



తెలుసుకున్న తెలుగుదేశం మండల అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5,51,777 చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు సతీష్‌నాయుడు, రాష్ట్ర బీసీలు ఉపాధ్యక్షులు మన స్వామి యాదవ్, శ్రీపల్లి కొండే శ్వర ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు నాయుడు, ఆర్ భాస్కర్ చేట్టి, రాష్ట్ర వాణిజ ఉపాధ్యాయులు బాలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్, కండ్రిక ముని చంద్ర నాయుడు, శేషాద్రి డాక్టర్, సుగ్రీవ రెడ్డి, జై చంద్ర నాయుడు, తేన్నరసు, జాన్సన్, రాజ్వేలు, గులాంబాయి, విజయ్,మధు యాదవ్, లక్ష్మీపతిరాజు, సురేష్, రాజశేఖర్‌యాదవ్, శ్యాంకుమార్, గోపి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఇండియన్ మహిళల క్రికెట్ జట్టు గెలవాలని పూజలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మహిళల క్రికెట్ వరల్డ్ కప్‌లో ఇండియన్ క్రికెట్ జట్టు విజయం



సాధించాలని తెలుగుదేశంపార్టీ నగరం మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ ఆధ్వర్యంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజలలో ముఖ్య అతిథిగా రాష్ట్రగ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ హాజరయ్యారు. ఇండియన్ మహిళల క్రికెట్ జట్టు విజయం సాధించాలని అమ్మవారికి ప్రత్యేక అర్చనతో పాటు కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అర్సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు, శ్రీనివాసులు రాజారాం కోటేశ్వరరావు, అనిత, రేవతి, సూర్యకుమారి సుజాత, భారతి, యశోద పాల్గొన్నారు.

## 5న కార్తీక దీపం జ్వాలతోరణంను విజయవంతం చేయండి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండ రామస్వామి వారి ఆలయ దక్షిణమాడ వీధిలో ఈనెల 5వ తేదీన కార్తీకమాసం సందర్భంగా కార్తీకదీపం నిర్వహించడం జరుగుతుందని తిరుపతి నగరంలోని భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని, చిగోరా ఆధ్యాత్మిక కేంద్ర వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు తెలిపారు. ఆదివారం చిగోర ఆధ్యాత్మిక కేంద్ర వద్ద కార్తీకదీపం జ్వాలా తోరణం, రమా సహిత సత్యనారాయణ వ్రతం నిర్వహణ గోడపత్రికలను ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 5వ తేదీ బుధవారం సాయంత్రం 5.30గంటలకు ధాత్రి పూజ, 6:30 గంటలకు జ్వాలా తోరణం, 6.45గంటలకు అఖండ దీపారాధన సహస్ర దీపాలంకరణ, 7 గంటలకు రమా సహిత సత్యనారాయణ వ్రతం, 9 గంటలకు పంచ హారతి, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ పరమశివుని అనుగ్రహం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగవతుల జయలక్ష్మి, లక్ష్మి రంగనాథన్, డి.లీలావతి, సిఆర్‌సిఆర్ కే.శేషగిరిరావు, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



## యునాని ఇండియన్ క్లినిక్ ప్రారంభం

### మోడల్ కాలనీలో వైద్య సేవలకు నూతన శకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో యునాని ఇండియన్ క్లినిక్ భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మైనారిటీ సమాజ అభ్యున్నతికి, ప్రజల ఆరోగ్య రక్షణకు అంకితభావంతో ఈ వైద్య కేంద్రం ఏర్పాటు చేయడం విశేషం. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనారిటీ అధ్యక్షులు జాకీర్, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ జిమ్ దాము పాల్గొన్నారు. వైద్యురాలు, మధుమేహ నిపుణురాలు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గని, బాబు, నవాజ్, అల్లా బకాష్ హాజరై క్లినిక్ ప్రారంభోత్సవ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. మైనారిటీ అధ్యక్షులు జాకీర్ మాట్లాడుతూ మోడల్ కాలనీ ప్రజలకు తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత గల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో యునాని ఇండియన్ క్లినిక్ ప్రారంభించాం. హిజామా, డయాబెటీస్, బీపీ వంటి వ్యాధులకు ప్రాచీన యునాని పద్ధతిలో సమర్థవంతమైన చికిత్స అందించబ డుతుందని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము మాట్లాడుతూ ప్రజలకు దగ్గరలోనే ఆరోగ్య సేవలు అందేలా చూడటం మున్సిపాలిటీ ప్రధాన ధ్యేయం. ఈ క్లినిక్ ప్రారంభమవడం కుప్పం పట్టణానికి శుభ సూచకం అని పేర్కొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ ఆధునిక వైద్య పద్ధతులతో పాటు యునాని చికిత్సలు కూడా ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. మధుమేహం, ఒత్తిడి, శరీర నొప్పులు వంటి సమస్యలకు ఈ చికిత్సలు ప్రయోజనకరమన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సేవలో యునాని ఇండియన్ క్లినిక్ సదా ముందంజలో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయి : డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీలో నిబద్ధతతో పాటు క్రమశిక్షణగా పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం చిత్తూరులో జరిగిన ఏపీ ఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్ శ్రీనివాస్ అభినందన ఉత్సవ కార్యక్రమంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో అంకితభావం సేవా దృక్పథం అత్యంత ముఖ్యమైనవన్నారు. జనసేన ప్రజలపక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడే పార్టీ అని ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేనలో పదవి ఉన్నా లేకపోయినా పవన్ కళ్యాణ్ కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా న్యాయం చేస్తారని చెప్పారు.



## బాలోత్సవంలో యోగాసనాల పోటీలు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నాలుగోవ పిల్లల పండగ తిరుపతి బాలోత్సవం ఆదివారం రెండవ రోజు ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగాసనాల పోటీలు నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసునీసా బేగం మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే ఆరోగ్యం పట్ల అవగాహన అవసరమన్నారు. అందుకే తాము నిత్యం పిల్లలకి యోగాసనాల పోటీలు పిల్లల బాలోత్సవంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈపోటీలలో గవర్నమెంట్ స్కూలు ప్రైవేటు స్కూల్లో పిల్లలు పాల్గొన్నారు. ఈ పోటీలలో పిల్లలు చెపట్టిన పోటీలకు జడ్జిలుగా వ్యవహరించి నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేత పిల్లలకు మొదటి, ధృతీయ, తృతీయ బహుతులు సీనియర్స్ బాల, బాలికలకు అలాగే జూనియర్స్ బాల, బాలికలు అందుకున్నారు. ఈ పోటీలలో ఆ స్కూల్ టీచర్లు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## విలువలు లేని విద్య నిష్ప్రయోజనం

**పలమనేరు మేజర్‌న్యూస్:** విలువలు లేని విద్య నిష్ప్రయోజనమని విశ్వ శ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపూడి దామోదర్ నాయుడు అన్నారు.ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని చదవడం ద్వారా విలువలు అలవడుతాయన్నారు. మరో ముఖ్యఅతిథి శతావధాని ఆముదాల మురళి మాట్లాడుతూ పిల్లలు చెడిపోవడానికి తల్లిదండ్రులే ముఖ్య కారణం అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు నీతి కథలు చెప్పడం, నీతి పద్యాలు నేర్పించడం ద్వారా మంచి పౌరులుగా తయారవుతారన్నారు. ఈదిశగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 13 సంవత్సరాలుగా నిర్విరామ కృషిచేస్తున్న సంస్థ అధ్యక్షకార్యదర్శులు పి.తులసినాథం నాయుడు, పుష్ప నిజమైన భాషా సేవకులు అన్నారు. వందకు పైగా పద్యాలు చెప్పిన 60మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. డాక్టర్ గుడివాడ అన్నయ్య నాయుడు(దామలచెరువు) జూటూరు తులసీదాస్ (అనంతపురం) మమ్ముల తిరుపతిరావు (విజయనగరం) నేమిలైటి కిట్టన్న (తిరుపతి) యువశ్రీ మురళి (బి.యన్.ఖండిగ)డాక్టర్ మౌని (తిరుపతి) టీఎల్.నరసింహులు, వి.నారాయణ (పలమనేరు) ఓట్రప్రకాశరావు(తిరుత్తణి) అశ్వర్థనారాయణ (పుంగనూరు) పి.చిత్ర, నాగ బాలాజీ (గంగవరం)లకు వార్షికోత్సవ పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమంలో పైనేని మురళి, సీతారామయ్య, లత, చాణుక్య, దామోదర్‌నాయుడు, నరేంద్ర, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, తులసి, పాల్గొన్నారు.



## శ్రీవారి ఆలయంలో
# వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

(మొదటిపేజీ తరువాయి)

కైశిక ద్వాదశి ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.



**ప్రాశస్త్యం....** పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ పెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

**నంబదువాన్ కథ...** కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్థానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్‌స్వామి, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జయహో "బాహుబలి" ఎల్‌విఎం-3

**4,410 కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్-3 ఉపగ్రహం కక్ష్యలోకి**

**తిరుమల వెంకటేశ్వర స్వామి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయాల్లో పూజలు**

**బాహుబలి' ద్వారా అమలుచేసిన అతిపెద్ద మిషన్లలో ఇది ఐదవది**



**తిరుపతి బ్యూరో/సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** భారీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమై 4,410కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్-3 ఉపగ్రహాన్ని ఆదివారం కక్ష్యలోకి చేర్చింది ,భారత భూభాగం నుంచి గతంలో ఎన్నడూ ఇంత బరువైన ఉపగ్రహాన్ని పంపిన చరిత్ర లేదు.దీంతో 'బాహుబలి'గా పిలిచే అత్యంత శక్తి వంతమైన రాకెట్ ఎల్‌ఎమ్3-ఎమ్ 5ను ఇస్రో సిద్ధం చేసి ఉపగ్రహాన్ని 'బాహుబలి' ద్వారా కక్ష్యలోకి చేర్చే మిషన్ ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు దిగ్విజయంగా అంతరిక్షంలోని కక్షలోకి ప్రవేశ పెట్టింది. రాకెట్ భూమి నుంచి నింగిలోకి ఎగిరిన 16:09 నిమిషాలకు జియో ట్రాన్స్ఫర్ ఆర్బిట్లోకి (జీటీవో) ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది మూడు దశల్లో దీన్ని కక్షలోకి ప్రవేశపెట్టారు . సైనిక సమాచార అవసరాల కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. ఈ ప్రక్రియకు సంబంధించిన కౌంట్ డౌన్ తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ వన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండో ప్రయోగ వేదిక వద్ద శనివారం సాయంత్రం 5.26 గంటలకు మొదలైంది. పీఎస్ఎల్వీ రాకెట్లను నాలుగు దశల్లో ఘన, ద్రవ ఇంధన దశలతో ప్రయోగిస్తే జీఎస్ఎల్వీ, ఎల్‌విఎం3 రాకెట్లను ద్రవ, ఘన, క్రయోజనిక్ ఇందనాలతో మూడు దశల్లోనే ప్రయోగించారు. జీఎస్ఎల్వీ రాకెట్లకు అత్యంత కీలక మైన దశగా భావించే క్రయోజనిక్ దశ ఎంతో సంక్లిష్టమైంది. దీనికి సంబందించి లిక్విడ్ హైడ్రోజన్, లిక్విడ్ అక్సిజన్ అనే రెండు రకాల ఇంధనాలు క్రయోదశలో ఉంటాయి. ఈ తరహా బంధనం తయారు చేయాలంటే మైనస్ 270 డిగ్రీల సెల్సి యస్ వాతావరణంలో తయారు చేయాల్సి ఉండడంతో దీన్ని రష్యా నుంచి అరువు తెచ్చుకుని ఆరు ప్రయోగాలు చేశారు. ఒక క్రయో ఇంజిన్ దగ్గర ఉంచుకుని పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో క్రయోదశను కూడా రూపొందించి జీఎస్ఎల్వీ 24 గంటలపాటు దీన్ని కొనసాగించి రాకెట్ ఇంధనాన్ని నింపే ప్రక్రియను పూర్తిచేసారు శాస్త్రవేత్తలు, అన్ని భాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ కౌంట్ డౌన్ ప్రక్రియను పరిశీలించారు. లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) శనివారం మరోసారి సమావేశమై, ఈ ప్రయోగానికి తన ఆమోదం తెలిపింది.

**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయాల్లో పూజలు...** ఎల్‌విఎమ్ 3-ఎమ్ 5 ప్రయోగం భారత సమా చార రంగంలో కీలక ఘట్టంగా నిలవనున్నదని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన, ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు జరిపించారు. అనంతరం సూళ్లరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

# నేలపట్టు పక్షుల కేంద్రంలో పర్యాటకుల సందడే సందడి





**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రంలో ఆదివారం పర్యాటకు సందడి సందడి చేశారు,కడప నుండి విద్యా మందిర్ హై స్కూల్ నుండి 90 మంది విద్యార్థులు రావడం జరిగింది. విద్యార్థుల ముందుగా పక్షుల కేంద్రంలోని జింకల పార్కును వీక్షించి అక్కడ నుండి పక్షుల కేంద్రంలోని చెరువు కట్ట పైకి వెళ్లి పర్యాటకులు వీక్షించేందుకు ఏర్పాటుచేసిన యు పాయింట్ వద్దకు వెళ్లి విదేశీ విధానాలను వీక్షించారు విదేశీ విహంగాలు ఇప్పుడిప్పుడే పక్షుల కేంద్రానికి ఇచ్చేస్తున్నాయి ఇప్పటికి ప్రస్తుతం ఐదు రకాల పక్షులు వచ్చినట్లుగా తెలుస్తుంది. నేలపట్టు పక్షుల కేంద్రానికి ప్రసిద్ధిగాంచిన గూడబాతులు కూడా రావడంతో పర్యాటకులు వాటిని వీక్షించి ఆనంద్ హేళనలో సాగారు, చెరువు కట్టపై ఉన్న గైడ్ హుస్సేన్ విద్యార్థులకు బైనస్కోపులను అందించి విదేశీ వలస పక్షుల యొక్క జీవిత విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పక్షులు కేరింతలతో పర్యాటకులను అబ్రమనిపిచ్చాయి. అనంతరం చిల్డ్రన్ పార్కులో ఆటవస్తులతో ఆటలాడుకొని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు,పక్షుల కేంద్రంలో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు పక్షుల కేంద్రం సిబ్బంది ఏర్పాటు చేశారు. కడప విద్యార్థులు వారి సంతోషాన్ని ఆనందంగా వ్యక్తం చేశారు.

# వైకాపా కోటి సంతకాల సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, పరిపాలనలో ప్రభుత్వం తెచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు కన్ను మెడికల్ కాలేజీలపై పడడంతో తన వాళ్ళకు సంపద కోసం ప్రైవేట్ పరం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'ఆదివారం మన్నే ముత్తేరి పంచాయితీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ చేపట్టామన్నారు. గత ప్రభుత్వహయాంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యశ్రీని ఆరోగ్యంగా 25 లక్షలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మన తన బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వచ్చేలా చేసిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జెండా మోస్తేనే పింఛను,తల్లికి వందనం, ఆటో డ్రైవర్ సేవలో పథకాలు ఇస్తున్నారన్నారు. పై కార్యక్రమంలో అల్లూరు అనిల్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, స్వామి రెడ్డి, జెట్టి వేణు యాదవ్, అలవల సురేష్, కాకి శ్రీరామ్మూర్తి, తుపాకుల ప్రసాద్, భగవాన్ దాసు, బందిలి మహేష్, హరి, అభయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ మహిళల వన్డే క్రికెట్‌లో భారత్‌దే గెలుపు: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల వన్డే ప్రపంచ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కచ్చాపి ఆడిటోరియంలో ఎల్‌ఈడి స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు క్రీడాకారులతో పాటు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. మ్యాచ్ కు వర్షం అడ్డంకిగా మారడంతో ఆలస్యంగా ప్రారంభమైంది. శ్రీవారి ఆశీస్సులతో మహిళల వన్డే ప్రపంచ కప్‌ను భారత్ క్రికెట్ జట్టు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా వన్డే ప్రపంచ కప్‌లో భారత్ టీమ్ మెరుగైన ఆటతీరుతో సెమీఫైనల్‌లో చాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముచ్చటగా మూడోసారి ఫైనల్ అందుతున్న భారత్ ను గెలుపు వరించడం ఖాయమన్నారు. మహిళల్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నాయన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను రెండు నుంచి మూడు శాతానికి పెంచారని ఆయన తెలిపారు. దేశ,ఆసియా, ప్రపంచస్థాయి పోటీల్లో పథకాలు గెలిచిన క్రీడాకారులకు ఇచ్చే నగదు బహుమతిని భారీగా పెంచిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వనిధని ఆయన చెప్పారు. మహిళలు క్రికెట్ లోనే కాకుండా పురుషులతో సమానంగా ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన చెప్పారు. తల్లితండ్రులు పిల్లల్ని క్రీడల్లోనూ ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ,ఎస్సీ కార్పొరేషన్ సభ్యురాలు కుమారమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.







## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# నకిలీ జోగి రమేష్ రోగం కుదిరింది

**- తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ చేసి విక్రయించడం ద్వారా ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించి, దానిని రాజకీయంగా వాడుకోవడానికి ప్రయత్నించిన నకిలీ జోగి రమేష్ రోగం ఈరోజు నుండి కుదురుకుంటుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం తయారు చేయించి, దానిని విచ్చలవిడిగా విక్రయాలు చేయడం ద్వారా కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకొని వేలాది మంది పేద ప్రజలు ప్రాణాలు పోవడానికి కారణం అయిన నకిలీ జోగి రమేష్ ఈరోజు అరెస్టు కావడం పట్ల నకిలీ మద్యం కారణంగా మరణించిన వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికి, నకిలీ ప్రమాణాలు చేసేస్తే తప్పించుకోలేరని, జగన్ రెడ్డితో కలిసి జోగి బృందం వేసిన నకిలీ మద్యం ప్లాన్ మొత్తం పూర్తి ఆధారాలతో సిట్ సేకరించి ఈరోజు జోగిని అరెస్టు చేసిందని గుర్తు చేశారు. వేరే వాళ్ళ పేరు మీద రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి కావలసిన యంత్రాలు సమకూర్చుకొని లిక్కర్ తయారీ చెయ్యండి. మంచి సమయం చూసి మీరు ఎవరూ లేనప్పుడు దానిని ప్రభుత్వం మీద రుద్దుదామని జోగి రమేష్ నాతో అన్నారని జనార్ధన్ రావు పేర్కొనడం వైసిపి కుట్రను తేటతెల్లం చేస్తోందని తెలిపారు. అంతా నేను చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తా అని హామీ ఇచ్చిన జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చి, నా తమ్ముడ్ని కూడా ఇందులో జోగి రమేష్ ఇరికించి ద్రోహం చేశాడని పేర్కొనడం వైసిపి నాయకుల ద్రోహబుద్దిని మరోసారి బయట పెట్టిందని ఆరోపించారు. చిన్నప్పటినుండి పరిచయం ఉన్న జోగి రమేష్ నన్ను నమ్మించి మోసం చెయ్యడం తో బయటకు వచ్చి నిజం చెబుతున్నా అని సంచలన విషయాలు బయటపెట్టిన నకిలీ మద్యం కేసులో ఏ1 గా ఉన్న జనార్ధన్ రావు చర్యలతో ఉలిక్కిపడిన వైసిపి నాయకులు షరా మామూలుగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో ముందు నుండీ టీడీపీ చెబుతున్నదే నిజమని తేలింది. ఈ మొత్తం వ్యవహారానికీ సూత్రధారి వైసీపీ మాజీ ఎమ్మెల్యే జోగి రమేషే అంటూ ఏ1 జనార్దన్ రావుతో జోగి రమేష్ చేసిన వాట్సాప్ చాట్ మెసేజెస్ బయటకు రావడంతో వైసీపీ తేలు కుట్టిన పిల్లి చందంగా ఈ వ్యవహారాన్ని దారి మళ్లించే పనిలో పడి తన నకిలీ చేష్టలతో ప్రపంచాన్ని మరోసారి బురిడీ కొట్టించాలని చూసిందని ఆరోపించారు. నకిలీ మద్యం జే బ్రాండ్స్ కేసులో అడ్డంగా బుక్ అయిన జగన్ - జోగి - జనార్ధన్ జే గ్యాంగ్ లింక్ బయట పడిందని , నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధనరావు, అతని సోదరుడు జగన్మోహన్ రావులు ఎవరో నాకు తెలియదు అని బుకాయించిన జోగి రమేష్ వారితో ఉన్న ఫోటోలతో అడ్డంగా దొరికిపోయాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణలో చురుగ్గా పాల్గొనాలి..

**అనుపల్లి పంచాయతీ యువతకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచన**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుకరణ చేయడాన్ని నిరసిస్తూ చేపట్టే కోటి సంతకాల సేకరణలో చురుగ్గా పాల్గొనాలని చంద్రగిరి నియోజక వర్గం పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచించారు. రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీకి చెందిన పలువురు పార్టీ నేతలు, యువకులు ఆదివారం తుమ్మల గుంటలోని చెవిరెడ్డి నివాసంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారితో సమావేశమైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోటి సంతకాల సేకరణలో ఆలస్యం చేయడానికి వీలు లేదని, గ్రామ స్థాయిలో ఒక్కరికీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల జరిగే ఇబ్బందులను ప్రతి ఒక్కరికీ తెలియపరచి సంతకాల సేకరణ చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని యువత ఉత్సాహంతో విజయవంతం చేయాలన్నారు. రామచంద్రపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి భాను ప్రకాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు


**- జిల్లా తెదేపా అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు**



**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాలో ఉన్న నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాలను ఇదివరకే పుత్తూరు వడమలపేట మండలాలను తిరుపతిలో చేర్చటం నగరి ,నిండ్ర విజయపురం చిత్తూరు జిల్లాలో ఉన్న సందర్భంలో ప్రజల యొక్క ఈ దీర్ఘ కాల సమస్యను ప్రత్యేక శ్రద్ధ తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు నారా లోకేష్ దగ్గర ప్రస్తుతం నగరి విజయపురం నిండ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పూర్తి వివరాలందించి ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని పట్టుదల కృషితో పోరాట పటిమతో ప్రభుత్వం నుండి విధి విధానాలను సమగ్రమైన రూపకల్పనతో మూడు మండలాలను శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ తిరుపతిలో కలుపుటకు కృషికి మూడు మండలాల ప్రజలే కాక నగరి నియోజకవర్గ ప్రజలు మొత్తము మిక్కిలి సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఇందుపై త్వరలోనే జీవో విడుదలవుటకు ప్రజల ఆసక్తితో ఎదురుచూస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు తెలిపారు.

## విద్యాభివృద్ధికి కృషి చేస్తా..

**- ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాస్**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఏపీ ఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ ఐటీ వింగ్ ప్రతినిధి ఉయ్యాల శ్రీనివాస్ కు జిల్లా జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మ్యాంగో భవన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు హాజరైన జనసేన పార్టీ ప్రముఖులు, నాయకులు దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, అలాంటి విద్యకు సంబంధించిన కార్పొరేషన్ లో తనకు డైరెక్టర్ పదవి లభించడం సంతోషాన్నిస్తోందన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర హస్తకళలు, చేనేత కార్పోరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ,శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఛైర్మెన్ కొట్టె సాయి,తిరుపతి కిరణ్ రాయల్,గురజాల చెన్నకేశవులు నాయుడు,చైతన్య, రాందాస్ ,ఏఎంసీ ఛైర్మెన్లు శివరాం,వెంకటేష్ యాదవ్ ,రమణ,సూర్యనారాయణ ,అంజలి, దయారాం, యశ్వంత్,జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకులు,కూటమి నేతలు పాల్గొన్నారు.



## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

**గూడూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని మిఠాత్మకూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, జడ్పిటిసి యామిని, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ మహేంద్ర రెడ్డి, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణ రెడ్డి గూడూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.

## మహిళా ప్రపంచ్ కప్ ఫైనల్ వీక్షించిన ఎంఎల్ఏ



**గూడూరు, మేజర్‌న్యూస్** మహిళ ప్రపంచ్ కప్ ఫైనల్ ఆడుతున్న భాతర జట్టు విజేతగా నిలవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆకాక్షించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని గడియార స్థంభం వద్ద ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి క్రికెట్ అభిమానులతో కలసి వీక్షించారు. ఈ సందర్భగంఆ యాన మాట్లాడుతూ క్రికెట్‌కు భారత్‌లో ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. క్రికెట్ అభిమానుఎల కోరిక మేరకు ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏతోపాటు సతీమణి సంధ్య, తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, జనార్ధన్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రవీంద్రా రెడ్డి, పెంచలయ్య, నాగేశ్వరావు, పప్పుయాదవ్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ విషాదం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**- వైసీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయ కుమార్ రెడ్డి**




**తడ, మేజర్ న్యూస్:** కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో భక్తుల ప్రాణాలు సురక్షితంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటనలో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రైవేటు ఆలయం అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గత పది నెలల్లో తిరుమల, సింహాచలం, కాశీబుగ్గల్లో వరుసగా జరిగిన ఘటనల్లో భక్తులు మృతిచెందినా ప్రభుత్వం పాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు. భక్తుల రక్షణలో పోలీసులు, ఇంటెలిజెన్స్ విభాగాలు విఫలమయ్యాయని బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

-వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు చంద్రబాబు పచ్చజెండా
-ఆరోగ్యశ్రీలో ఇన్సూరెన్స్ విధానానికి ప్రభుత్వ కుట్ర
-ఇది పూర్తిగా ప్రజావైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడమే
-ఆరోగ్యశ్రీ అంటే గుర్తొచ్చేది దివంగత వైయస్ఆరే
-2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే
-వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు
-ఆరోగ్యశ్రీ అంటేనే వైయస్ఆర్, వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే
-ప్రజల్లో ఆ మంచి పేరును చెరిపేయాలని చంద్రబాబు కుట్ర
-అందులో భాగంగానే వైద్య కాలేజీల ప్రయివేటీకరణ
-ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ పోరాటం

# అడ్డగోలుగా ప్రయివేటీకరణకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం

**మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మొదలుపెట్టిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం ద్వారా.. వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అన్నారు. ఓజిలి మండల లోని ముమ్మాయి పాలెం, మాచవరం, తిరుమలపూడి, కుందాం, అత్తివరం ,గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా వైకాపా సీనియర్ నాయకులు పల్లంపర్తి రాజారెడ్డి, తిరుమలపుడి సర్పంచ్ గోపాలయ్య, జరుగుమల్లి బాబు రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు.కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అనిఅన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రైవేట్ కు అప్పగిస్తున్నామంటూ వాటిని మంత్రులు మరియు ఎమ్మెల్యేలు జోరుగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. 14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన అని చెప్పుకునే చంద్రబాబురాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేకపోయారని విమర్శించారు.పది మెడికల్ కళాశాలను పూర్తి చేయాలంటే రూ.4800 కోట్లు ఖర్చు అవుతుందని.మూడు లక్షల కోట్ల బడ్జెట్ గల రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేయలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, మాజీ మండలం మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ,పిండుకూరు మధుసూదన్ రెడ్డి, కొత్తచెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి,కుండా శేఖర్ రెడ్డి ముంగర వెంకు రెడ్డి పల్లంపర్తి రాజారెడ్డి ,భాస్కర్,నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు, మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.



### కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ద్వారా

# ప్రభుత్వ పథకాల అవగాహన

**ఎంపీడీవోఏపీ ఆర్ కుమార్**

**శాంతిపురం మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సొంత నియోజకవర్గమైన కుప్పంలో ,కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు అమలు చేయబడుతున్నది. ఈ పథకాలలో సౌరశక్తి, గృహ నిర్మాణం ,పరిశ్రమలు, హై మస్ట్ లైట్స్, హెచ్ ఎన్ ఎన్ ఎస్ ,ఎన్టీఆర్ సుజల, రోడ్లు , ఐ హెచ్ హెచ్ ఎల్, ఎన్టీఆర్ భరోసా, పెన్షన్ గోకులం షెడ్లు, వీధిలైట్లు, దీపం గ్యాస్ కనెక్షన్ మహిళల కోసం శ్రీ శక్తి (ఉచిత బస్సు) పథకాలు అమలు చేయబడుతుంది. రాబోవు రెండు సంవత్స రాలలో కుప్పం నియోజకవర్గాన్ని "స్వర్ణకుప్పం స్వచ్ఛ కుప్పం"గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్య పథకాలు అమలు జరపడుతున్నది. ఈ ప్రతిష్టాత్మకమైన టువంటి పథకాలు పూర్తి స్థాయిలో వినియోగించు కొనుటకు తద్వారా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది పేదరికం లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు పనులు జరుగుతున్నవి .ప్రస్తుతం అమలు జరుగుతు న్నటువంటి పనులు పథకాలను ప్రజలకి మరింత దగ్గరగా తీసుకుని వెళ్లడానికి ,అవగాహన కల్పించుటకు సృజనాత్మకంగా కళాజాత కార్యక్రమాలు షార్ట్ ఫిలిమ్స్ ను స్క్రీనింగ్ పై ప్రదర్శించడం ద్వారా అవగాహన కల్పించబడు తున్నది. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను శాంతిపురం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలోనూ నిర్వహిస్తున్నారు. కెనమాకునపల్లి గ్రామంలో కళాజాత వారి ద్వారా ప్రభుత్వ పథకాల గురించి వ్యక్తిగత మరుగుదొడ్ల గురించి అవగాహన కల్పించారు రాళ్ళబూదూగురు గ్రామంలో షార్ట్ ఫిలిం ద్వారా లఘు చిత్ర ప్రదర్శనతో పథకాల గురించి మరుగుదొడ్ల అవసరాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజకీయ నాయకులు,సర్పంచు,వార్డ్ మెంబర్లు,పంచాయతీ కార్యదర్శులు సచివాయల సిబ్బంది పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరు అయి ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని గ్రామీణ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను కళాజాత రూపాలలో ప్రదర్శించడం చూసి చాలా బాగుందని సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ పి ఆర్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల నుండి వచ్చిన స్పందనను దృష్టిలో పెట్టుకొని మండలంలో అన్ని గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు .




# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

### బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### రియల్ సంస్థ ప్రతినిధి రామారావు



**చిత్తూరు ప్రతినిధి , మేజర్న్యూస్.** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రియల్ సంస్థ ప్రతినిధి రామారావు తెలిపారు. నగర శివారు ప్రాంతంలో ఆదివారం రియల్ సంస్థ సీఈవో రామారావు ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రామారావు మాట్లాడుతూ రియల్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మారు మూల ప్రాంతాలతో పాటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాల యాలలో సహితం బాల్య వివాహాల పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలకు పాల్పడితే సమీప పోలీస్ స్టేషన్ లోనూ, పోలీస్ హెల్ప్ లైన్ 112, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. బాల్య వివాహన నివారణ చట్టం పిసిఎంఏ 2006 మేరకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల ఫైన్ విధించడం జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధి గూర్చి పెద్దిరెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం

**సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్**



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ గృహమనందు ఆదివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నిన్నటి రోజున సోమల్లో విలేకరుల సమావేశంలో పెద్దిరెడ్డి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందని మధుసూదన్ రాయల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ 2009 నుండి ఇప్పటివరకు మీరు ఎమ్మెల్యే 2014 నుండి మీ కుటుంబ సభ్యులే పార్లమెంట్ అభ్యర్థులు అయితే కురిసిన వర్షాలకు సోమల మండలంలో జీడి రేవుల వంక బ్రిడ్జ్ కొట్టుకుపోవడం చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు సోమల మండలానికి రాకపోకలు నిలిచిపోవడం జరిగింది. కూటమి నాయకులతో చుట్టుపక్కల గ్రామ ప్రజలతో కలిసి మధుసూదన్ నాయుడు ఆ బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మత్తులు చేసి రవాణా కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని, అయితే ఇన్ని సంవత్సరాలుగా ప్రజా పాలకులుగా ఉన్న మీరు ఎందుకు జీడి రేవుల వంక బ్రిడ్జి ను ఏర్పాటు చేయలేదని మధుసూదనాయుడు ప్రశ్నించా డని అన్నారు.మీరు అభివృద్ధి చేశాము అంటున్నారు కదా పుంగనూరు సమర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఎన్ని కుటుంబా లకు నీరు ఇస్తున్నారు చెప్పండి, పట్టణ పుర వీధులలో రహదారు లను పాడుచేసి టి టి డి కళ్యాణ మండపం వద్ద ట్యాంక్ కట్టి ఏమి ఉపయోగమో చెప్పండి. అవుల పల్లి ప్రాజెక్ట్ ద్వార ఎంత మంది కి ఉపయోగమో చెప్పండి అని మధుసూదన్ రాయల్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు సుబ్రమణ్యం, గంగరాజ, వెంకటేష్, రాఘవ్ సయ్యద్, , సమితి, సూరు, సూరిషాం పర్వేజ్, ముబారక్, సిట్టప్పు, ముజ్జి, ముని తదితరులు పాల్గొన్నారు.

# నేడు కుప్పంలో పిజీఆర్ఎస్ కార్యక్రమం



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ( పిజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు పీడీ తెలిపారు.కుప్పం నియోజకవర్గ ప్రజలు సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఇవ్వాలని ఆయన కోరారు.



## శివుని సేవలో మహారాష్ట్ర మంత్రి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** మహారాష్ట్రకు చెందిన వాటర్ రిసోర్సెస్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ మంత్రి గిరీష్ మహాజన్ ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను ఆయన దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపం వద్ద ఆయనకు స్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీ ఆర్వోలు రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలే ముద్దు... పిపిపి విధానం వద్దు

### కాంగ్రెస్ పార్టీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు తులసి రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 17 నూతన వైద్య కళాశాలలో నిర్మాణం జరపగా వాటిలో 10 వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేయడం దారుణమని కేవలం 6000 కోట్లు ఉంటే వాటి పనులు పూర్తి చేసుకుని వాడుకులోకి వస్తాయని ఆ 6000 కోట్లను కూడా నాబార్డ్ ద్వారా నిధులు సమకూరునుండగా వాటిని కూడా రద్దుచేసి పిపిపి విధానం తీసుకురావడం వల్ల పేద వైద్య విద్యార్థులకు శాపంగా మారుతుందని రాష్ట్రంలో వైద్యరంగం అగాతంలోకి నెట్టి వేయబడుతుందని ఇటువంటి విధానాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సెంట్రల్ బోర్డ్ సభ్యులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి మృత్యుంజయ మండపం వద్ద స్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీ ఆర్వోలు రవి పాల్గొన్నారు.



## శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేస్తున్న దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్‌గా ఎన్నికై, జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా ఘనంగా అభినందన సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పాలకమండలి అధ్యక్షుడు కొట్టిసాయి ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తనలు వుయ్యాల శ్రీనివాస్‌కి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు శ్రీకాళహస్తి జనసేన నాయకులు గరికిపాటి చంద్ర, చంద్రశేఖర రావు రిటైర్డ్ తాహసిల్దార్, పసుపులేటి నవీన్ కుమార్, ఈర్ల చిరంజీవి, లీలాధర్మ పాల్గొన్నారు.



# హథీరాంజీ మఠాన్ని కూల్చకుండా పునరుద్ధరిస్తాం

### కార్పొరేటర్ నరసింహాచారి వివరణ

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డులోని హథిరాంజీ మఠాన్ని త్వరలో కూల్చేస్తారని వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని, ప్రాచీన కట్టడాలను, సంపదను కాపాడుకోవడం కోసం అవసరమైన చోట్ల మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తామని ఆ ప్రాంత కార్పొరేటర్ నరసింహాచారి వివరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు హాధీరాంజీ మఠాన్ని కూల్చకుండా పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతూ"థాంక్యూ సీఎం సార్"అనే పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మఠం ముందు భాగంలో ఆరు అడుగుల మేర కుంగి నందున తాను,మబ్బు దేవనారాయణ రెడ్డి, కొందరు హాదీరాంజీ బావాజీ భక్తులు, వ్యాపారస్తులతో కలిసి సొంత డబ్బులు లక్ష రూపాయలు వెచ్చించి నిర్మాణ రంగంలో ఆసియాలోనే ప్రముఖ నిర్మాణరంగ సంస్థకు చెందిన నిపుణుల నుండి మెట్రో ఫిటింగ్ నివేదికను తెప్పించామన్నారు. ఇలాంటి అపురూపమైన కట్టడాలను భావితరాలకు అందించాలన్న మంచి ఉద్దేశంతో వారు తమకు సహకరించారన్నారు. మఠానికి దక్షిణం వైపున శిథిలమైన చోట గతంలో ఏదైతే మెటీరియల్ వాడారో వాటిని వాడి చిన్న చిన్న మరమ్మతులు చేసి తిరిగి పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. దక్షిణం వైపు ఉన్న షాపులను, అలాగే పడమర వైపు ఉన్న షాపులను ఇప్పుడు ఎలా ఉన్నాయో ఆర్సి షీట్లతో అలాగే పునర్మిస్తామన్నారు. మఠానికి చెందిన శిల్ప సంపద కానీ, వృక్ష సంపద గాని, ప్రాచీన సంపదకు




చెందిన వేటిపైన చెయ్యి పెట్టమన్నారు.ప్రాచీన సంపద అయిన కోట ఎంత అద్భుతమో.. తిరుపతిలోని హాథిరాంజీ మఠం భవనం కూడా అలాంటిదేనన్నారు. అలాంటి తిరుపతి ఆణిముత్యమైన మఠాన్ని కూల్చకుండా యధావిధిగా నిలపడానికి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లకు నగర ప్రజల తరఫున ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.మఠానికి చెందిన షాపులో వ్యాపారం చేసుకునే వారిలో కేవలం 10 శాతం మాత్రమే ఎగవేతదారులు ఉన్నారని, మిగిలిన 90శాతం వ్యాపారులందరూ నిజాయితీగల పేదవారని అన్నారు. మఠం వారు కూడా ఆ 10 శాతం బకాయిలు ఉన్నవారిని పిలిచి మాట్లాడే విషయంలో కానీ, మఠానికి చెందిన అభివృద్ధిలో కానీ తామందరూ సహకరిస్తామని నరసింహాచారి స్పష్టం చేశారు.

# బోయకొండలో అన్యమతస్తుల హలాల్ చేయడంపై ఈఓకు ఫిర్యాదు

### హిందువుల మనోభావాలను దెబ్బతీసే వారిపై చర్యలుతీసుకోవాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానంలో అన్యమతస్తులు దేవస్థానములో అమ్మవారికి బలిచ్చే జంతువులను ఆదివారం అలాల్ చేస్తుండటంతో బిజెపి నాయకులు కొండపై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా కొంత మంది ఇలా చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఈఓ ఏకాంబరంకు వినతి పత్రం సమర్పించారు. అలాగే బోయకొండ పరిసర ప్రాంతాలలో హలాల్ చేయరాదని ఫ్లెక్సీ బోర్డులు పెట్టాలని బిజెపినాయకులు కోరారు. ఈ విషయంపై స్పందించిన ఈఓ తక్షణమే చర్యలు తీసుకుంటామని ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని రెండు రోజుల్లోనే బోయకొండ పరిసర ప్రాంతాల్లో అన్య మతస్తులు హలాల్ చేయరాదని బోర్డులు పెట్టిస్తామన్నారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లోకేష్, చౌడేపల్లి మండల అధ్యక్షులు మనోహర్, పుంగనూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు జగదీష్ రాజు, రొంపిచర్ల మండల అధ్యక్షులు నాగరాజ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికారాణి, రాష్ట్రకౌన్సిల్ మెంబర్ అబ్బా వెంకట రమణనాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమటం బాబు, సీనియర్ నాయకులు ప్రవీణ్, కుమార్, శేఖర్, సోమల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విశ్వనాథ్ నాయుడు, సోమల మండల అధ్యక్షులు హిమగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ పోటీల్లో భారత్ మహిళా జట్టు విజయం సాధించడం ఖాయం

### నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** బాంబే క్రికెట్ స్టేడియంలో భారత్,సౌత్ ఆఫ్రికా మధ్య ప్రారంభమైన ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ పోటీల్లో భారత్ మహిళా జట్టు విజయం సాధించడం ఖాయమని సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సత్యవేడు ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఆయన భారీ స్క్రీన్ను ఏర్పాటు చేయించి మహిళ ప్రపంచ కప్ ఫైనల్ పోటీల క్రీడాభిమానులు తిలకించేల చొరవ చూపడంతో పాటు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళల కూడా క్రీడారంగంలో రాణించాలన్నారు. ఇందులో భాగంగానే మహిళా క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలన్న ఉద్దేశంతో మహిళా ప్రపంచ కప్పు ఫైనల్ పోటీల ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో భారత మహిళా క్రికెట్ క్రీడా జట్టు ఫైనల్ పోటీ దశకు చేరుకుని దక్షిణాఫ్రికాతో తల పడిందన్నారు. భారత మహిళ క్రికెట్‌జట్టు ఫైనల్ పోటీల్లో ప్రపంచ కప్ సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకు మునుపు టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి స్థానిక టిడిపి నేతలతో కలిసి బాల



నాగాలమ్మ అమ్మవారిని దర్శించుకుని భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించడానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇండోర్ స్టేడియం చేరుకున్నారు. సాయంత్రం నాలుగున్నరగంటలకు దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకొని భారత జట్టుకు బ్యాటింగ్ అప్పగించింది. దీంతో శంకర్‌రెడ్డి, స్థానిక టిడిపి నేతలు, క్రీడాకారులు జాతీయ జెండాను చేతబట్టి ప్రత్యక్ష ప్రసారానికి నాంది పలికారు. తదనంతరం శంకర్ రెడ్డి నాయకులతో కలిసి సత్యవేడు పట్టణం శ్రీమాతంగేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు రూబెన్, గోవిందస్వామి, సురుటుపల్లి ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు కృష్ణయ్య యాదవ్, దయ, పేరడం వెంకటేశులు పలువురు మహిళా సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కుప్పం,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, కాణిపాకం బోర్డు సభ్యులు, కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ నరేష్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని కుప్పం మండలం వేపూరు మిట్టపల్లి గ్రామంలో జనసైనికులు రాఘవ ఆధ్వర్యంలో గుడుపల్లి మండలం గుండ్లసాగరం గ్రామంలో మండల అధ్యక్షులు అమీర్ మరియు మణికంఠ ఆధ్వర్యంలో యమగానిపల్లి గ్రామంలో నాగరాజు ఆధ్వర్యంలో కనమనపల్లి గ్రామంలో మంజునాథ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణ ఘనంగా చేపట్టారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి నాయకులు సమన్వయంతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పయనంలో పరిగెడుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి భారీ మెజారిటీ రావాలంటే కూటమి పార్టీలు బలపడాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుప్పం జనసేన పార్టీ ఇంచార్జ్, పిఓసి డాక్టర్ నరేశ్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను, సూపర్ 6 కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ప్రజలకు జనసేన వాణిగా బలంగా తెలుయజేయాలని, ముఖ్యమంత్రి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎనలేనివి

## బీవీపీ జాతీయ కార్యదర్శి డిడి శర్మ

**రామచంద్రపురం మేజర్ న్యూస్** భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎన లేనివని భారతీయ వికాస పరిషత్ జాతీయ కార్యదర్శి జాతీయ కార్య దర్శి డిడి శర్మ అన్నారు ఆదివారం వెంకట రామా పురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళా శాలలో భారత వికాస్ పరిషత్ దక్షిణ భారతదేశ పోటీలను జ్యోతి ప్రజ్జన చేసిఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలోనే అత్యున్నత గౌరవం ఉందన్నారు సాంప్రదాయాలు రక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ విద్యాపీఠం విసి ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి శ్రీ దక్షిణ భారతదేశంలో నుండి విచ్చేసిన బృందాలు పాల్గొని తమ సంగీత ప్రతిభను కనబరిచారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధాన చేశారువెంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం బిసి రాణి సదాశివమూర్తి శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రేణు దీక్షిత్ ఏబీవీపీ తిరుపతి ప్రాంత అధ్యక్షులు డాక్టర్ నిరంజన్ బాబు రీజనల్ కార్యదర్శి పురుషోత్తం శాస్త్రి జనరల్ సెక్రెటరీ అవిలాల శ్రీధర్ పిల్లే ఫైనాన్స్ కార్యదర్శి సుంకు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఎరువులు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రైతులకు అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఎరువులు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ఎఫ్ఎంటి ఎన్. రమేష్ తెలిపారు. ఆదివారం మోటు మల్లెల గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ ఎరువులు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి, పంటల ఉత్పాదకత పెంపు దిశగా పీఎండీఎస్ విత్తనాలను పంపిణీ చేస్తున్నదని అన్నారు. ఈ విత్తనాలను మోటు మల్లెల గ్రామపంచాయతీ లోని రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దగ్గర 15 రకాల ప్రకృతి వ్యవసాయ ఎరువులు ఉన్నాయని తెలిపారు. వీటిని కొనుగోలు చేసి రైతులు వారి భూమిలో వేయడం వలన భూమి సారవంతంగా మారుతుందన్నారు. రైతులు పలు రకాల విత్తనాలను విత్తుకోవడం వలన వచ్చే గడ్డి పాడి ఆవుల పాల ఉత్పత్తి కూడా పెంచుతుందన్నారు. అలాగే విత్తనాలను



వినియోగించి పంటలు సాగు చేస్తే భూమి సారవంతంగా మారడంతో పాటు, నేలలో పోషక విలువలు కూడా పెరుగుతాయని అన్నారు. పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు అధిక ఆదాయం వస్తుందన్నారు. రైతులు దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు పీఎండీఎస్ ఎరువులను కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ 2 కోమల, ఎల్ 3 లు సుధారాణి, అనంత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌ను సన్మానిస్తున్న జనసేన పార్టీ నేత పి హరికృష్ణ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఏ బాల కృష్ణ దంపతులు ఇచ్చేశారు. వారికి చైర్మన్ కొట్టేసాయితో కలిసి కలవడం జరిగింది. వారిని దుస్సాలోత్తో సత్కరించడం జరిగింది. జనసేన పార్టీ నేత పి హరికృష్ణ శ్రీకాళహస్తి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్ కొట్టేసాయిని ప్రత్యేకంగా దుశ్యాలువాతో సత్కరించడం జరిగింది.

